ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 11.07.2026 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ నగరం బుల్లెట్ రైళ్లకు హబ్‌గా మారబోతుందని ..ఈ రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి 5 వేల 454 కోట్ల రూపాయి కేటాయించామని రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పారు.
2. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరికరాల కొనుగోళ్ల ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ చెప్పారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆత్మనిర్భర్ భారత్ విజన్ వల్ల దేశం సొంతంగా సాంకేతికతను సృష్టించే స్థాయికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
4. ఎన్నికల నిబంధనల మేరకు రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమవుతుందని అలాంటి వారికి జైలు శిక్ష, జరిమాన పడుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సి. సుదర్శన్ రెడ్డి చెప్పారు.

**అశ్విని వైష్ణవ్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి వల్ల హైదరాబాద్ నగరం బుల్లెట్ రైళ్లకు మెగా హబ్‌గా మారబోతుందని రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్నారు. హైదరాబాద్ నుంచి పుణే, చెన్నై, బెంగళూరుకు మూడు బుల్లెట్ రైలు కారిడార్లను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. దీని వల్ల హైదరాబాద్ నుంచి అమరావతికి కేవలం 70 నిమిషాల్లోనే చేరుకోవచ్చన్నారు. ఈ రోజు హైదరాబాద్‌లో ఐటీ నిపుణులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశం ప్రస్తుతం ఐటీ రంగం నుంచి ఏఐ దిశగా దూసుకుపోతుందని చెప్పారు. దేశాన్ని సెమీ కండక్టర్ హబ్‌గా మార్చేందుకు 315 విశ్వవిద్యాలయాల్లో డిజైన్ టూల్స్ అందుబాటులోకి తీసుకవచ్చినట్లు తెలిపారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం 15 లక్షల కోట్ల మార్కును దాటిందని అందులో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైల్వే నిధుల విషయంలో తెలంగాణాకు సరైన న్యాయం జరగలేదని తమ ప్రభుత్వం బడ్జెట్‌లో 5 వేల 454 కోట్ల రూపాయలు కేటాయించిందని గుర్తు చేశారు.

పీటీసీ హైదరాబాద్

ఆస్పత్రులు...దామోదర

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరికరాల కొనుగోళ్ల ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేస్తామని, ఆసుపత్రుల్లో వైద్య పరికరాల పనితీరును పర్యవేక్షించేందుకు సెంట్రలైజ్‌డ్ డ్యాష్‌బోర్డ్ ఏర్పాటుచేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చెప్పారు. ఆ మేరకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఎంఎస్ఐడీసీ) అధికారులను ఆదేశించారు. పరికరాల కొనుగోలుకు ఇండెంట్ ఇవ్వడం నుంచి వాటిని ఆసుపత్రిలో అమర్చేంత వరకు ప్రతి దశను ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలని , వైద్య పరికరాల పనితీరును పర్యవేక్షించేందుకు సెంట్రలైజ్‌డ్ డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్య పరికరాల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది మంది బయోమెడికల్ ఇంజినీర్లను నియమించాల మంత్రి ఆదేశించారు. టీజీఎంఎస్ఐడీసీ ఎండీ గౌరవ్ ఉప్పల్ , డీఎంఈ నరేంద్ర కుమార్ , డీహెచ్ రవీంద్ర నాయక్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

డెస్క్

**కిషన్ రెడ్డి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆత్మ నిర్భర్ భారత్ విజన్ వల్ల దేశం సొంతగా సాంకేతికతను సృష్టించే స్థాయికి చేరిందని కేందర్ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. యూపీఐ లాంటి డిజిటల్ మౌలిక సదుపాయలు ప్రపంచానికే ఆధర్శంగా నిలిచాయని కొనియాడారు. హైదరాబాద్ నోవాటెల్ హోటల్ లో HYSEA GCCS, ఐటీ అధినేతలతో ఈ రోజు జరిగిన సమావేశంలో ఆన మాట్లాడుతూ....అంతర్జాతీయ

ఒప్పందాల ద్వారా గ్లోబల్ మార్కెట్ సంపద నేరుగా మన దేశ కార్మికులు , స్టార్టప్ ల బ్యాంక్ ఖాతాల్లోకి చేరుతుందని స్పష్టం చేశారు. రైల్వే భద్రత వ్యవస్థ కవచ్ పైలెట్ ప్రాజెక్టును తెలంగాణలో ఏర్పాటు చేయడం పట్ల కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వ స్టేషన్ శంషాబాద్ విమానాశ్రయాన్ని 750 రూపాయల కోట్లతోనూ , నాంపల్లి రైల్వే స్టేషన్ ను 350 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్ , కరీంనగర్ లాంటి నగరాలను కూడా పారిశ్రామికంగా బలోపేతం చేయాలని కిషన్ రెడ్డి ఐటా అధినేతలను కోరారు.

**పీటీసీ - హైదరాబాద్**

పెట్టుబడులు-శ్రీధర్ బాబు

తయారీ రంగ పరిశ్రమల్లో పెట్టుబడులకు ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ అత్యంత అనుకూలమైనదని ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు అన్నారు. పారిశ్రామిక విధానాలు , మౌలిక వసతులు , నైపుణ్యం కల మానవ వనరులతో ప్రపంచస్థాయి తయారీ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా జర్మనీ దేశ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని నిన్న తమను కలసిన ఆ దేశ అత్యున్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని కోరారు. 'తెలంగాణ-జర్మనీ' భాగస్వామ్యం పెట్టుబడులకే పరిమితం కాకుండా , సాంకేతికత, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి

రంగాలకూ విస్తరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హోస్పర్, హైదరాబాద్‌లో జర్మనీ కాన్సుల్ అమితా దేశాయ్ , బవేరియా ఆర్థిక శాఖ ఈడీ ఉల్రికే హోఫ్‌మన్ తదితరులు ఆ ప్రతినిధి బృందంలో ఉన్నారు.

డెస్క్

హరీష్ రావు

దేవుళ్లపై ఒట్టు పెట్టడం , మాట తప్పడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటేనని బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిన్న ఖమ్మం జిల్లాలో బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ, కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తి పోయడంలో విఫలమైన ప్రభుత్వం దానిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తోందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీళ్లను ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని పంపిణీ చేయాలని పదవీ విరమణ చేసిన ఇంజినీర్లు చెబుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్షతో రైతుల భవిష్యత్తును దెబ్బతీయడం సమంజసం కాదని, తాగు, సాగునీటి ఇక్కట్లకు రాష్ట్ర పప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

డెస్క్

**సీతక్క**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో చోటుచేసుకున్న ఆరుగురి హత్యల పట్ల మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని , బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషిని ఆదేశించారు.

**పీటీసీ హైదరాబాద్**

ఎన్నికల కమిషన్

ఎన్నికల నిబంధనల మేరకు రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమవుతుందని, అలాంటి వారికి ఏడాది జైలుశిక్ష , జరిమానా విధిస్తారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించి , ఇతర పొరపాట్లను సరిదిద్దడమే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని నిన్న హైదరాబాద్ లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో చెప్పారు. సాధారణ పౌరుల నుంచి ఉన్నత స్థాయి వారి వరకు ప్రతి ఒక్కరు ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయాల్సిందేనని, ఎవరికి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 3.38 కోట్ల మందికి ఎన్యూమరేషన్ ఫారాలు అందచేస్తున్నామని , వాటిని నింపి బీఎల్ వోలకు ఇవ్వకపోతే ఓటర్ ముసాయిదా జాబితాలో పేరు ఉండదని సుదర్శన రెడ్డి

చెప్పారు.    ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో         ఓటర్ల సౌకర్యార్థం ఎన్యూమరేషన్ ఫారాలను ఉర్దూలోనూ  అందుబాటులు ఉంచినట్లు చెప్పారు.

డెస్క్

**వరంగల్ – SIR**

వరంగల్ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను వేగవంతం కావడానికి వివిధ మండలాల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ సేకరణ డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆమె ఈరోజు నిర్వహించిన సమీక్షల సమావేశంలో సూచించారు.
కాగా హనుమకొండ జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ  పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి కోరారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు బీఎల్ఓలకు సహకరిస్తూ ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని కోరారు.

**పీటీసీ – వరంగల్**

**నల్గొండ – SIR**

నల్గొండ జిల్లాలో ఓటర్ల జాబిత ప్రత్యక సవరణ కింద ఇప్పటివరకు 48 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని కలెక్టర్ చంద్రశేఖర్ రావు తెలిపారు. ఎల్లుండి లోగా ఇది 50 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈరోజు అధికారులను ఆదేశించారు. అన్ని పురపాలక సంఘాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.

**పీటీసీ - నల్గొండ**

**పోలీస్ యాక్ట్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 31వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ విధించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రదర్శనలు, రాస్తారోకోలు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**ప్లాస్టిక్**

పర్యావరణానికి పెను ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగ నివారణకు సమష్టిగా కృషి చేయాలని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో ప్లాస్టిక్ రహిత సంచులు, పర్యావరణ పరిరక్షణ క్యాప్ ల పంపిణీని ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....

**బైట్ – అడ్లూరి లక్ష్మణ్**

**పీటీసీ – జగిత్యాల**

**ANM**

సంగారెడ్డి జిల్లాలో మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల (ఎఎన్ఎం) 1931 ఖాళీల భర్తీకి సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను అధికారులు విడుదల చేశారు. దీనిపై ఏమైన అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు ఈ నెల 13 నుంచి 15వ తేదీ సాయంత్రం

లోగా మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ) వెబ్ సైట్ ద్వారా తెలియజేయవచ్చని అధికారులు పేర్కొన్నారు.

**పీటీసీ - సంగారెడ్డి**

వాతావరణం

రెండు తెలుగు రాష్ట్రాలు సహా అనేక రాష్ట్రాల్లో వచ్చే మూడు , నాలుగు రోజుల్లో ఉరుములు, మెరుపులు బలమైన గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ సంస్థ అంచనా వేసింది.రాష్ట్రం నుంచి కర్ణాటక సమీపంలోని సముద్రతీరానికి ఆనుకొని తూర్పు-మధ్య అరేబియా సముద్రం వరకు ద్రోణి సాగుతోందని వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో నేడు ,రేపు కొన్ని చోట్ల వర్షం పడే అవకాశం ఉందని ,అదే సమయంలో ఎండతీవ్రత ఉండవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.

డెస్క్

**ట్రాన్స్ ఫార్మర్లు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాలిపోయిన 25 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీసీఎల్ జిల్లా ఎస్ఈ వేణుమాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లంతకుంట, ముస్తాబాద్, తంగళ్లపల్లి తదితర గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**ఆర్థిక సంఘు నిధులు**

రాష్ట్ర ప్రభుత్వాలు 16వ ఆర్థిక సంఘుం నిధులు అందుకున్న పది రోజుల్లోగా వాటిని స్థానిక సంస్థలకు బదలాయించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది. ఈ ప్రక్రియలో జాప్యమైతే వడ్డీ చెల్లించవలసి ఉంటుందంటూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 ఆర్థిక సంవత్సరం మధ్య కాలానికి అన్ని రాష్ట్రాలకు 9.47 లక్షల కోట్ల రూపాయలు కేటాయింపు జరగగా , అందులో తెలంగాణకు 9వేల 968 కోట్లు కేటాయించింది.

డెస్క్